ఋణానుబంధం

ఆ రోజు మా తమ్ముడి పుట్టినరోజు పండుగ. ఆవాళతో వాడికి ఏడాది వెళ్ళిపోతుంది. మేమంతా చాలా సంతోషంగావున్నాము. మా ఇంట్లో పెరిగిన పిల్లిపిల్ల ఒకటి మా తమ్ముడిరూపంలో అవతరించిందని మా అందరి నమ్మకం. అందువల్లనే, మేము వాణ్ణి "మ్యావ్", అని పిలచేవాళ్ళం. అన్నిటికంటే ఆశ్చర్యం ఏమిటంటే మా పిలుపుకు వాడు పలికేవాడు

త్రిపురనేని ప్రమీల (14)
మద్రాసు

పిలుపు పిలుపుకీ ముసిముసి నవ్వులు ఒలకపోసేవాడు... పిల్లి పిల్ల మా తమ్ముడిగా అవతరించిన కథ చెపుతాను......

మా మేనత్తగారికి మా వూరే బదిలీ అయింది. ఆమె భర్తకు డిప్యూటీకలెక్టరు ఉద్యోగము. వాళ్లు వేరుగా యిల్లు అద్దెకు తీసుకొని వుంటున్నారు. ఒకరోజు నేనూ, మా అమ్మా నాన్నా, చెల్లెలూ, పెద్ద తమ్ముడూ, అందరం వాళ్లని చూట్టానికి వెళ్లాము. వాళ్ల ఇంట్లో రెండు పిల్లికూనలు వున్నాయి

వరద పాట

దేవరకొండ సత్యం' దేవరకొండ సుబ్రహ్మణ్యం
(తణుకు)

గోదావరి వరదవచ్చి,
గూడు గూడు కూలిపోయి,
ఏడుస్తూ జీవితాల్ని
యీడుస్తూ బ్రతుకుతూన్న
లక్షలాది నావాళ్లని
చూస్తూంటే ఏడుపొచ్చి
గుండెల్లో గుబులువచ్చి,
కళ్లమ్మట కన్నీరై
వొస్తోందే అమ్మా!

పాపం! అమ్మా! పాపలతో,
కట్టుకున్న బట్టలతో,
మిట్టఎక్కి మిద్దెఎక్కి,
పిట్టల్లా గుట్టల్లా
పడిఉన్నారెల్లాగే?
మరి గోదావరి తల్లి కింత
మనమంటే కోపం ఎందుకు?

ఇన్నాళ్లూ సాకి సాకి
యీరోజున కసిరించింది.
తెలుగువాళ్లదే పాపం?
తెలుగు సీమదే లోపం?
చెప్పే అమ్మా!
అందరమూ కలసి మెలసి
ఆర్తులకు సహాయం చేద్దాం.

ఇంటింటా బియ్యమడిగి
యిచ్చేద్దాం వాళ్లకి.
చొక్కా టోపీ తొడుగే,
చందా పోగుచేయ వెళ్తానే!

మొన్న మొన్న ఉదయించిన
మన రాష్ట్రపు బాగుకొరకు
మాలో మేం బుద్ధికలిగి ఉంటా
మని
మా దేశం పూర్వంలా
తలఎత్తగ
తెలుగునాడు వెలుగునాడు
అనిపించగ

సంఘీభావం ప్రకటిస్తామని
గోదావరితల్లికి వినతులు చేద్దాం,
ప్రణతులు చేద్దాం.

అప్పుడు మళ్లీ గోదావరి
దయతో, హాంసల లయతో,
భద్రాచలం రాజమండ్రీ
పరిసర ప్రదేశాలన్నిటినీ
ఫలవంతం సుఖవంతం చేస్తూ
ప్రవహిస్తుందే అమ్మా! మన
లను
దీవిస్తుందే అమ్మా!

★ ఋణానుబంధం ★

వాటిని పెట్టి, వాటి తల్లి చచ్చి పోతే, వాళ్లు కొద్దిగా పాలుపోసి పెంచుతున్నారు. అందులో ఒకటి తెల్లగా మెత్తాబుత్తిలాగావుంది. ఆ పిల్ల మీద మా కందరికీ యిష్టం కలిగింది. మా మేనత్తను అడిగి, ఆ పిల్లిపిల్లను తీసుకొనివొచ్చి మేము దాన్ని పెంచాం.

ఆ పిల్లిపిల్ల మా యింట్లో ఒక సంవత్సరం పెరిగింది. 'మ్యావ్' 'మ్యావ్' అంటూ మా కాళ్ల చుట్టూ తిరిగేది. దాని తెలివి తేటలకు మేము ఆశ్చర్య పడేవాళ్లం. ప్రొద్దున్నే పాలవాడు వచ్చే టయిముకు, ఎదురుచూస్తూ కూర్చునేది. పాలవాడు రాగానే తన ప్లేటుకోసం అంట్లు తోమే పని మనిషిదగ్గరకు వెళ్లి, తన ప్లేటు కడిగియిచ్చేదాకా, గల్లంతు చేసేది. పాలు ఆ ప్లేట్లోపోస్తే తప్ప తాగేది కాదు. ఎంత ఆకలివేసినా సరే, అమ్మ రావాలి, ఆ ప్లేట్లో పాలు పొయ్యాలి - చచ్చినా యితరవస్తువులు ముట్టేది కాదు. దొంగతన మంటే ఏమిటో ఎరగదు. దాని అమాయకత్వాన్ని చూచి మా నాన్నగారు, "మనం విడిచిపెడితే, ఇది ఎలా బ్రతుకుతుందో!" అనే వారు.

ఆ పిల్లిపిల్లంటే మా నాన్నగారికి కూడా చాలా ఇష్టం. ఇష్టం లేకుండా ఏమవుతుంది? ఆయన రాత్రి ఏవేళకు వచ్చినా, వచ్చే దాకా మేలుకునివుండేది. ఆయన రాగానే 'మ్యావ్' 'మ్యావ్' అంటూ ఆయన కాళ్లచుట్టూ నాలు గయిదుసార్లు తిరిగి, ఆయన్ని భోజ నానికి కూర్చోబెట్టి తానుకూడా వొక ముద్ద తిని, అప్పుడు నిద్రపోటా నికి వెళ్ళేది. దాని ఆప్యాయతకు మా నాన్నగారికే చాలా ఆశ్చ ర్యము వేసేది. అది యింట్లో మాతో పాటు తనూ వొక మెంబరుగా

వుండేది. దానిని మేము 'చిట్టీ' అని పిలచేవాళ్లం.

2

ఆనాడు ముక్కోటి ఏకాదశి. అందరం ప్రొద్దున్నే లేచాము. మా చిట్టి కనుపించలేదు. దాని కోసం యిల్లంతా వెతికాము. కాని ఇంట్లో ఎక్కడా లేదు. ఎక్కడికన్నా వెళ్ళిందేమో అనుకున్నాము. కాని అది ఎవరి ఇళ్లకూ వెళ్లదని మాకు తెలుసు. పాలవాడు వచ్చాడు. పాలుపోసి వెళ్లాడు. పనిమనిషి, దాని పాలప్లేటు తోమి వంటింట్లో పెట్టి వెళ్ళింది. కాని మా చిట్టి రాలేదు. మేము భయపడుతూ అటూ యిటూ తిరుగుతూవుంటే, "మీ నాన్నగారు వచ్చే వేళ అయింది. ఆవేళకు అదే వస్తుందిలే," అన్నది, మా అమ్మ.

మా నాన్నగారు వచ్చారు. కాని అది రాలేదు. నాన్నగారు భోంచేసి మళ్ళీ ఆఫీసుకు వెళ్ళిపోయారు. అది యింకా రాలేదు. కాలం గడుస్తున్నకొద్దీ, మా అమ్మ కూడా కంగారుపడటం మొదలు పెట్టింది - "ఎక్కడకు పోయిందో పిచ్చి మొద్దు!" అన్నది.

మేము యిరుగుపొరుగు వాళ్లని, ఇద్దరి ముగ్గురిని అడిగాము. వారు, మాకు కనపడలేదంటే మాకు కనబడలేదు, అన్నారు. కాలం గడుస్తున్నకొద్దీ దానికి, ఏ అపాయం జరిగివుంటుందో అని నాకు అనుమానం ఎక్కువయింది. బిక్కమొఖం వేసుకుని తిరుగుతున్న మా చెల్లెలిని చూస్తే, నిజంగా గుండె తరుక్కుపోయింది. అస్తమానం దాన్ని ఎత్తుకు తిరుగుతుండేది మా చెల్లెలు. దాన్ని చంకలో పెట్టుకుని రబ్బరుబొమ్మను తిప్పినట్లు తిప్పినా ఏమీ అనేది కాదు మా 'చిట్టి'. మా చెల్లెలు ఇవన్నీ తలుచుకొని ఏడ్చి, ఏడ్చి పడుకొని, నిద్రపోయింది.

సాయంకాలము పెరట్లో కూర్చుని నేనూ, అమ్మా వెనకింటి ఆమెతో మాట్లాడుతున్నాము. 'మాటా, మాటా మీద పిల్లిపిల్ల సంగతి వచ్చింది. వెనకింటి ఆవిడ, 'చెట్టిగారి కుక్క దేన్నో చంపిందని చెప్పుకుంటున్నారమ్మా,' అన్నది.

ఈ మాట వినేసరికి నా గుండె గుభేలుమన్నది. ఆవిడను ప్రశ్నల మీద ప్రశ్నలు వేశాను. అది పిల్లిపిల్లా? తెల్లగా బొద్దుగా వుంటుందా? కళ్లు ఎర్రగా మనిషి కళ్లకు మల్లే వుంటాయా? నా ప్రశ్నలన్నిటికీ ఆవిడ జవాబు వొకటే 'నాకు తెలియదు' అని.

చెట్టిగారి అమ్మాయి నాకు స్నేహితురాలే. మేమిద్దరం కాన్వెంటులో చదువుకున్నాము. ఆగలేక సంగతి తెలుసుకుందామని చెట్టిగారి యింటికి వెళ్లాను. ఆమె యింట్లోనే వున్నది. తనకీ సంగతి ఏమీ తెలీదని చెప్పి, వాళ్ల పనివాణ్ణి పిలిచి, అడిగింది. రాత్రి తమ కుక్క ఒక పిల్లిపిల్లను చంపినవిషయము నిజమేననీ, ఆ పిల్లిపిల్ల యెవరిదో తెలియదనీ చెప్పాడు వాడు.

'ఎందుకు చంపింది?' అని అడిగాను.

'ఇంట్లోకి వస్తుంటే కుక్క ఎగబడి పట్టుకుంది. మేము వచ్చేటప్పటికే నోట కరుచుకొని విదిలించి చంపివేసింది. పార్కుదగ్గర పడవేశాం' అన్నాడు.

ఆ పార్కు మా యింటిముందే వున్నది. నేను అక్కడకు పరిగెత్తాను.

3

నేను పార్కుదగ్గరకు వెళ్లటం చూచి మా యింటిముందు ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్లు నుంచున్న మా తమ్ముడూ, చెల్లెలూ పరుగెత్తుకొని వచ్చారు. అందరం పార్కుచుట్టూ వెదికాము.

దూరంగా వెదుకుతున్న మా తమ్ముడు, "అక్కా?" అని పిలిచాడు. మేము వాడిదగ్గరకు పరుగెత్తుకొని వెళ్లాము. అక్కడ ఒక గుంట వున్నది. ఆ గుంటలో వున్నది పిల్లిపిల్ల. దాన్ని చూచేసరికి నా కళ్లలో నీళ్లు తిరిగాయి. 'పాపం' అన్నాడు, మా తమ్ముడు. మా చెల్లెలు ఎక్కి ఎక్కి ఏడవటం మొదలుపెట్టింది. పిల్లిపిల్లను కాదు మేము చూచింది - పిల్లిపిల్ల కళేబరాన్ని. దాని వొళ్లంతా నెత్తురే. చచ్చి పడివుంది.

నా కళ్ళను నేను నమ్మలేకపోయాను. గుమ్మటంలాగ ఇల్లంతా కలయతిరిగే మా 'చిట్టి' కదలకుండా రక్తంముద్దలాగు పడివున్న ఈ పిల్లిపిల్లేనని అనుకోలేకపోయాను.

ఇంతలో మా చెల్లెలు, "చిట్టిని యింటికి తీసుకొనిపోదాం" అన్నది ఏడుస్తూ.

మేమంత ప్రాణపదంగా పెంచుకున్న పిల్లిపిల్లనూ, మాతోపాటు తిరిగిన పిల్లిపిల్లను, నేను విడిచిపెట్టి వెళ్లలేకపోయాను. ఇంతలో మా తమ్ముడు వొక బుట్టతెచ్చాడు.

గురుశిష్యులు

ఫొటో : సి. పూర్ణయ్య, విశాఖపట్నం.

ఋణానుబంధం

మేము ఆ కళేబరాన్ని బుట్టలో పెట్టుకొని ఇంటికి తీసుకొనివెళ్లాము. మమ్మల్ని చూచి మా అమ్మకూడా కన్నీరు పెట్టుకుంది. 'పిచ్చి మొద్దు కుక్క, కరుస్తుందనికూడా తెలియక పోయె' అన్నది; కళ్లు తుడుచుకుంది.

'ఏలాగూ తెచ్చారు. దానికి దహనసంస్కారాలు చెయ్యండి,' అన్నది అమ్మ.

మా దొడ్లో ఒక జామచెట్టు వున్నది. ఆ జామచెట్టు అంటే మాకందరికీ యిష్టం. మా తమ్ముడూ, మా చెల్లెలూ ఎప్పుడూ దానిమీదే వుంటారు. ఆ చెట్టుక్రింద పాతి పెట్టటం మంచిదని తోచింది నాకు. చుట్టుపక్కల వున్న స్నేహితులను పిలచి ఆ చెట్టుక్రింద మా చిట్టిని సమాధిచేశాము...

ఇంతలో మా నాన్నగారు వచ్చారు. ఆఫీసునుంచి వస్తూవస్తూ మా మేనత్తగారి యింటికి వెళ్లి ఆమెను తీసుకొనివచ్చారు. నాన్నగారిని చూడగానే మేము ఏడుపు ఆపుకోలేకపోయాము. మా చెల్లెలు మరీ. ఒక్కసారిగా ఏడవటం మొదలుపెట్టింది. నేనూ, అమ్మా జరిగినసంగతంతా చెప్పాము. మా నాన్నగారు బిగబట్టుకొని నుంచున్నారు. కాని ఆయన కళ్లు చెమ్మగిల్లటం నేను చూచాను. నాకు దుఃఖం పొర్లిపొర్లివొచ్చింది.

నా దుఃఖం చూచి "పిల్లిపిల్ల చచ్చిపోతే ఎక్కడన్నా ఏడుస్తారా?" అన్నది మా అత్త.

"నీకు తెలియదత్తా, అదంటే మాకు ప్రాణం; మేమంటే దానికి ప్రాణం; మేమంతా కలిసిపెరిగాం" అన్నాను.

"అంత ప్రాణం అయితే సంబంధాలు వూరికే పోతవటే. అదిఏదో ఒకరూపంలో మళ్ళీ మీ యింట్లో పుడుతుంది," అన్నది అత్త మా అమ్మవంక చూస్తూ. "ఋణానుబంధం కాకపోతే మనిషి పోయినట్లు మీరింత విచారపడతారా?" అన్నది. మా అత్తయ్యమాట నిజం అయింది. పదినెలలు దాటకముందే మాకు తమ్ముడు పుట్టాడు. ఆ పిల్లిపిల్ల మమ్మల్ని విడిచిపెట్టలేక ఈ రూపంలో పుట్టిందని మా ఉద్దేశము. అందుకనే మా తమ్ముడంటే మాకందరికీ ప్రేమే కాకుండా గౌరవం కూడా...

4

వాడి పుట్టినరోజు పండక్కి నేను వాడికి పాలుతాగేందుకు వొకప్లేటు కొని యిచ్చాను. పిల్లిపిల్లలాగా వాడు, ఆ ప్లేటులోనే తాగుతాడో, లేకపోతే ఎక్కడపడితే అక్కడ తాగుతాడో, చూడాలి... ★